# నిజామాబాద్-కామారెడ్డి



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



బుధవారం 15 మే 2024 02 పేజీలు


## జహీరాబాద్‌లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం



**బిక్కనూర్ మే 14 సూర్య మేజర్ న్యూస్:**
సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికలలో భాగంగా జహీరాబాద్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షట్కర్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని, బిక్కనూర్ మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ని కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండలంలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బండ్ల భూపతి నాయకులు పాల్గొన్నారు.

## కామారెడ్డి నుండి సంగారెడ్డికి తరలిన ఈవీఎంలు

**కామారెడ్డి,మే 14, సూర్య మేజర్ న్యూస్**
జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికలు పూర్తి పూర్తయిన సందర్భంలో కామారెడ్డి స్ట్రాంగ్ రూమ్ నుండి ఈవీఎంలను కామారెడ్డి జుక్కల్ ఎల్లారెడ్డి సెగ్మెంట్ల ఈవీఎంలను సంగారెడ్డిలోని గీతం యూనివర్సిటీలో భద్రపరిచినట్లు అధికారులు తెలిపారు. కామారెడ్డి నుండి తరలించిన ఈ వేములను సాధారణ పరిశీలకులుగా గోపాలజీ తివారితోపాటు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత ఆర్డీవోలు ఉన్నారు.

## పాల్వంచ మండలంలోని రైస్ మిల్లులను పరిశీలించిన జెసి

**మాచారెడ్డి ,మే 14, సూర్య మేజర్ న్యూస్**
పాల్వంచ జిల్లాలో ఓ మోస్తారు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం పాల్వంచలోని రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ చంద్రమోహన్ పరిశీలించారు ఈ సందర్భంగా రైస్ మిల్లుల నిర్వాహకులకు ధాన్యాన్ని రాత్రి పొద్దుపోయాక కూడా లిఫ్ట్ చేయాలని సూచించారు.



## నేడు రేపు ఈదురు గాలులతో వర్షం పడుతున్నందున తొందరగా ధాన్యాన్ని తరలించాలి ... అదనపు కలెక్టర్ చంద్రమోహన్





**కామారెడ్డి బ్యూరో,మే 14 , సూర్య మేజర్ న్యూస్ :**
నేడు రేపు ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ధాన్యాన్ని రాత్రి పొద్దు పోయాక కూడా తరలించవలసిందిగా అదనపు కలెక్టర్ చంద్రమోహన్ నిర్వాహకులకు సూచించారు. మంగళవారం కామారెడ్డి పట్టణంలోని శాబ్దిపూర్ కొనుగోలు కేంద్రాన్ని క్యాసంపల్లి లో ఓం శ్రీ వెంకటేశ్వర బాయిల్ ట్రస్ట్ విల్లను, పాల్వంచ మండలంలోని భవానిపేట్ లో భూలక్ష్మి రైస్ మిల్లులను, గాయత్రి బాయిల్డ్ రైస్ మిల్లును, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబుతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రెండు రోజులు వర్షాలు కురిసే సూచనలు ఉన్నందున ధాన్యం రాశులను త్వరితగతిన తూకం వేసి మిల్లులకు తరలించాలన్నారు. రైతులకు అవసరమైన టార్పాలిన్లు అందించాలని మౌలిక వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు కప్పి ఎగిరిపోకుండా చూసుకోవాలని కోరారు. అధైర్యపడవద్దని తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసి బైల్డ్ మిల్లులకు తరలిస్తామని అన్నారు కాగా తడిచిన ధాన్యాన్ని ఆరబెట్టి తీమశాతం తగ్గేలా చూడాలన్నారు. అనంతరం బాయిల్ రైస్ మిల్లులకు సందర్శించి అక్కడ వేచి ఉన్న లారీలలో ధాన్యాన్ని వెంటనే అన్లోడ్ చేసుకోవాలని రక్షిత్ జారీ చేయాలన్నారు.



రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా మిల్లులకు వచ్చిన లారీలను 24 గంటల్లోగా అన్లోడ్ చేసుకుని తిప్పి పంపితే తిరిగి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం లోడింగ్ చేసి పంపడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఇప్పటివరకు 42142 మంది రైతుల నుండి 526 కోట్ల విలువ గల2,38,488 మెట్రిక్ టన్నులకు ధాన్యం కొనుగోలు చేసి ట్యాబ్ ఎంట్రీతగతిన చేస్తూ 84% మేరా 441 కోట్ల రైతులు ఖాతాలలో జమ చేశామని మిగతా డబ్బులు రైతుల ఖాతాలో త్వరలో జమ చేస్తామని చంద్రమోహన్ తెలిపారు. ప్రక్రియ వేగవంతం చేస్తూ త్వరగా డబ్బులు ఖాతాలో జమ చేస్తుండడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల ఉప తాసిల్దారు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆరోగ్య వైద్య శాఖలో ఏమి జరుగుతుంది
## రెండు వర్గాలుగా చీలిన వైద్య ఉద్యోగులు

**బిక్కనూర్ మే 14 సూర్య మేజర్ న్యూస్:**
జిల్లా వైద్య శాఖ అధికారి కార్యాలయంలో అసలేం జరుగుతుందో అర్థం కావడం లేదు.. కార్యాలయంలో ఉద్యోగులు రెండుగా చీలిపోవడంతో సమస్య తలెత్తుతున్నట్లు సమాచారం. ప్రస్తుత జిల్లా వైద్యాధికారి లక్ష్మణ్ సింగ్ పై కొందరు వైద్యులు జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో నేడు బుధవారం రాష్ట్ర వైద్యశాఖ బృంద సభ్యులు జిల్లా వైద్యాధికారి పై వచ్చిన ఆరోపణలపై నిజ నిర్ధారణ చేయడానికి వస్తున్నట్లు సమాచారం. కాగా రెండు సంవత్సరాల వ్యవధిలో నలుగురు జిల్లా వైద్యాధికారులు బదిలీ కావడం చర్చనీయాంశంగా మారింది. జిల్లాలో డిఎంహెచ్వోల బదిలీలు తక్కువ సమయంలో కావడానికి కారణం కార్యాలయంలో ఉద్యోగులు రెండు వర్గాలుగా చిలి పోవడమే కారణమని తెలుస్తుంది. గతంలో మధుశ్రీ జిల్లా వైద్యాధికారిగా ఉండగా ఆమెపై ఆరోపణలు రావడంతో తక్కువ సమయంలోనే ఆమెను బదిలీ చేశారు. అనంతరం ఇంచార్జ్ జిల్లా వైద్యాధికారిగా చంద్రశేఖర్ రెడ్డి నియమితులయ్యారు. ఆయనపై కూడా రికార్డులలో సంతకాలు చేయడం లేదని ఫిర్యాదులు రావడంతో ఆయనను తప్పించి కల్పనా కాంటేను నియమించారు. ఆమెపై కూడా ఫిర్యాదులు రావడంతో ఆమెను బదిలీ చేశారు. అనంతరం లక్ష్మణ్ సింగ్ ను జిల్లా వైద్యాధికారిగా నియమించారు. కాగా లక్ష్మణ్ సింగ్ పై లైంగిక ఆరోపణలు రావడంతో స్వయంగా వైద్యులు రాష్ట్రస్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడంతో మళ్లీ లక్ష్మణ్ సింగ్ ను బదిలీ చేయించడానికి ఒక వర్గం వారు పట్టు పడుతుండగా, మరో వర్గం వారు అతనికి సపోర్టుగా నిలుస్తున్నారు. మొత్తానికి రెండు సంవత్సరాలలో నలుగురు జిల్లా వైద్యాధికారులు బదిలీలు కావడం వెనుక రాష్ట్రస్థాయి బృందం నిజ నిర్ధారణ చేసి కార్యాలయంలో సిబ్బందిపై కూడా ఎంక్వైరీ చేయాలని కొందరు వైద్యులు చెబుతున్నారు. అసలు జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. దీనికి రాష్ట్రస్థాయి వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని లోపం ఎక్కడ ఉందో కనుక్కోవాలని పలువురు అధికారులు కోరుతున్నారు



సూర్య
www.suryaa.com
బుధవారం 15 మే 2024

# బిడ్డ బెయిల్ కోసం కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీని పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి తాకట్టు పెట్టారు: రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి,మే 14,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లా కేంద్రంలోని క్లాసిక్ ఫంక్షన్ హాలులో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, బిడ్డ బెయిల్ కోసం కెసిఆర్,బిఆర్ఎస్ పార్టీని పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి తాకట్టు పెట్టారు అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని క్లాసిక్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్టీని, క్యాడర్ ను తెలంగాణ ప్రజల నమ్మకాన్ని బీజేపీకి అమ్మేశారు అన్నారు.కేసీఆర్ కు సెక్యులరిజంపై మాట్లాడే హక్కు లేదన్నారు మతతత్వ పార్టీతో లోపాయకారి ఒప్పందం చేసుకున్నారని తెలిపారు.కేసీఆర్ ఆరెస్సెస్ ఏజెంట్ అని ఆరోపించారు జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ కామారెడ్డిలో బంపర్ మెజారిటీ వస్తుందన్నారు. 10-12 వేల మెజారిటీ వస్తుందని కాంగ్రెస్ సర్వే, మండల అధ్యక్షుల నివేదిక



ద్వారా వెల్లడైందన్నారు.మాచారెడ్డి మండలంలో 4 వేలు, పాల్వంచ మండలంలో 2500, రామారెడ్డి 1500, బిబిపేట 2500-3000, దోమకొండ 1000, బిక్కనూర్ 4000, రాజంపేట 500, కామారెడ్డి రూరల్ 500ం, కామారెడ్డి టౌన్ 3-4 వేల మెజారిటీ ఉంటుందని అంచనా వేసినట్లు తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ గెలువబోయే 11 స్థానాల్లో జహీరాబాద్ ఉంటుందని సీఎం చెప్పారన్నారు.కామారెడ్డిలో కొంచెం బీజేపీ గాలి ఉంది.. జహీరాబాద్, నారాయణ్ ఖేడ్, ఆందోల్ లో కాంగ్రెస్ మెజారిటీ వస్తుందన్నారు.గత కొద్దిరోజుల నుంచి బీజేపీ బీఆర్ఎస్ ఒక్కటేనని చెప్తూ వస్తున్నామని తెలిపారు.కవిత బెయిల్ కోసం బీజేపీతో కేసీఆర్ అంటకాగుతున్నారని చెప్పినా నమ్మలేదన్నారు.ప్రస్తుతం ఎంపీ ఎన్నికల్లో అది నిజమని నిరూపణ అయిందన్నారు.మెజారిటీ గ్రామాల్లో కిందిస్థాయి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు బీజేపీకి ఓటు వేయమని ప్రచారం చేశారు.తమది రీజనల్ పార్టీ అని చెప్పుకునే కేసీఆర్ పార్టీ భవిష్యత్తు 5 నెలల్లోనే భూస్థాపితం అయింది.జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో మాత్రమే నాయకుల తీరుతో బిజెపికి ఓటు వేయించారని అనుకున్నాం..కానీ రాష్ట్రవ్యాప్తంగా ఇదే జరిగిందన్నారు.మోడీకి నార్త్ ఇండియాలో ఎదురుగాలి ఉంది. సౌత్ ఇండియాలో ప్రజలు క్లియర్



గా ఉన్నారు.షెడ్యూల్ 71, 72, 73 ప్రకారం ఐదేళ్లకు ఒకసారి రిజర్వేషన్లు మార్చల్సిన అవసరం ఉందన్నారు.కేసీఆర్ మొండిగా స్థానిక సంస్థల రిజర్వేషన్లను దానిని పదేళ్లకు పెంచారు మార్చి నెలలో కురిసిన రాళ్ళ వర్షానికి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలిచింది.ఎన్నికల కమిషన్ అనుమతితో రాష్ట్ర వ్యాప్తంగా 15 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగితే కేవలం కామారెడ్డి నియోజకవర్గంలోనే 10,420 ఎకరాల్లో నష్టం వాటిల్లిందన్నారు.ఎకరానికి 10 వేల చొప్పున ప్రభుత్వం 15 కోట్లు విడుదల చేస్తే 10 కోట్లకు పైగా కామారెడ్డి రైతులకు నష్టపరిహారం ఇచ్చామన్నారు.పదేళ్ల కేసీఆర్ పాలనలో ఒక్క రైతుకు పంట నష్టం ఇవ్వలేదు గతంలోవైఎస్ఆర్ హయాంలో పరిహారం ఇస్తే ప్రస్తుతం రేవంత్ రెడ్డి హయాంలో ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు.మొన్నటి ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డికి కామారెడ్డి సమస్యలపై మెమోరాండం ఇచ్చినట్లు తెలిపారు.ప్రాణహిత 21,22 ప్యాకేజి పనులకు నిధులు విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు.కామారెడ్డిలో డ్రింకింగ్ వాటర్ కోసం ప్రత్యేక పైప్ లైన్ వేయాలని విన్నవించినట్లు తెలిపారు.కామారెడ్డి ఎడ్యుకేషన్ హబ్ కోసం పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, మహిళా డిగ్రీ కళాశాల, దోమకొండకు డిగ్రీ కళాశాల, నర్సింగ్ కాలేజ్, డెయిరీ టెక్నాలజీ పిజిగా మార్పు, పారామెడికల్ కాలేజ్, ఐటీ హబ్, స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ ఇవ్వాలని కోరడం జరిగింది అలాగే రైల్వే ప్లై ఓవర్ బ్రిడ్జి, నూతన బస్టాండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఇందిరాగాంధీ స్టేడియంలో ఫ్లడ్ లైట్స్, గ్యాలరీ, సౌత్ క్యాంపస్ లో అదనపు కోర్సులు, దోమకొండ 100 పడకల ఆస్పత్రి, ఆటో నగర్, టూరిజం ఇవ్వాలని కోరడం జరిగింది ఎన్నికలా కోడ్ ముగిసిన తర్వాత సంబంధిత శాఖల మంత్రులతో స్వయంగా సమీక్షిస్తానన్నారు. పనులు ఒక్కొక్కటిగా పూర్తి చేస్తానన్నారు ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి. కాంగ్రెస్ టీపీసీసీ కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ గౌడ్ కామారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్ గరుగుల సర్పంచ్ రవితేజ గౌడ్ కౌన్సిలర్లు పాత శివ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి భక్తుల విరాళం

**బిక్కనూర్ ,మే 14 ,సూర్య మేజర్ న్యూస్:**
మండలంలోని తిప్పాపూర్ లో ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి



ఆలయ పునర్నిర్మానానికి గ్రామానికి చెందిన కమ్మరి పుష్ప కిషన్ మంగళవారం 51,116 రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపల్లి సిద్ధిరాములుకి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పునర్ నిర్మాణానికి తమ వంతుగా ఆర్థిక సహాయం చేసిన భక్తులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సారెడ్డి, నర్సింలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడైనా నేను పక్కా లోకల్ అంటున్న పోచారం



**బాన్సువాడ, మే 14 సూర్య మేజర్ న్యూస్:**
నిన్నటి వరకు ఎన్నికల బిజీతో క్షణం తీరిక లేకుండా ఉన్న మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి ఈరోజు బాన్సువాడ పట్టణంలోని టీ స్టాల్ లో అలా ప్రశాంతంగా చాయ్ తాగుతూ, ఎన్నికలు ఉన్నా లేకపోయినా తను మాత్రం బాన్సువాడ లోకల్ అన్నారు. బాన్సువాడ పాత మున్సిపల్ కాంప్లెక్స్ లో ఉన్న ఇమ్రాన్ టీ స్టాల్ కు ఈరోజు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో వెళ్ళి ఇతర కస్టమర్ల తో పాటుగా చాయ్ తాగుతూ ముచ్చట్లు పెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎలక్షన్లు వస్తాయ్, పోతాయ్. బయటి నాయకులు ఓట్లు అయిపోగానే వాళ్ళ ఊరికి పోతారు. నాకు మాత్రం బాన్సువాడే నా ఊరు, ఇదే నా ఇల్లు, బాన్సువాడ ప్రజలే నా కుటుంబం.. అంటూ చాయ్ ని ఆస్వాదించారు.

## టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా

**సదాశివనగర్ ,మే 14, సూర్య మేజర్ న్యూస్**
సదాశివనగర్ మండలం వజ్జపల్లి టిఆర్ఎస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుడు కే. శివకుమార్ మంగళవారం టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. దేశంలో మోడీ బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై త్వరలోనే బీజేపీ లో చేరుతున్నట్లు ప్రకటించారు.



# స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థ

### - స్ట్రాంగ్ రూమ్స్ వద్ద అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలి : పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్

**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 14 సూర్య మేజర్ న్యూస్:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పార్లమెంట్ ఎన్నికల కోసం ప్రతి పోలింగ్ బూత్ దగ్గర పోలీసు శాఖ తరుపున కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి చేయడం జరిగింది. ఇక ఓట్ల లెక్కింపు మాత్రమే మిగిలి ఉంది, అని, ఈవిఎం ల భద్రత కోసం స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడు అంచెల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధి పెద్దపల్లి జిల్లా మంథని, రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గల ఈవిఎంల భద్రత కోసం ఏ ఎన్ టి యు, ఇంజనీరింగ్ కళాశాల, పన్నూర్, రామగిరి మండలంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ మరియు మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గంల ఈవిఎం ల భద్రత కోసం ఐజా ఇంజనీరింగ్ కళాశాల,ముల్కల,మంచిర్యాల స్ట్రాంగ్ రూమ్స్‌ను సందర్శించి భద్రత ఏర్పాట్లను పోలీస్ అధికారులతో కలిసి సీపీ పరిశీలించి అధికారులకు సూచనలు పలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈవీఎంలను స్ట్రాంగ్‌రూమ్స్ దగ్గర పోలీసులు పటిష్ట బందోబస్తుతో భద్రపరిచామని తెలిపారు. ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర 144 సెక్షన్‌తో పాటు మూడంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తున్నాం అని స్థానిక పోలీసులు, ఆర్మ్ డ్ రిజర్వ్, కేంద్ర బలగాలు స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పహారా కాస్తున్నారు. ఎలాంటి ప్రమాదానికి, అగ్నిప్రమాదానికి అవకాశం లేకుండా అగ్నిమాపక పరికరాలను సైతం అధికారులు అందుబాటులో ఉంచాం. స్ట్రాంగ్ రూం ల వద్ద 24 గంటలూ సాయుధ రక్షణలో ఉంటుంది, సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించబడుతుంది అన్నారు., ఈ స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర ఒక ఏసీపీ పర్యవేక్షణలో ఒక సీఐలు,ఇద్దరు ఎస్ఐలతో పాటు ఇతర సిబ్బందితో 24 గంటలు విధులు విధులు నిర్వహిస్తున్నారు. అని అన్నారు.సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ రమేష్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, టాస్క్ ఫోర్స్ మల్లారెడ్డి, రామగుండం సీఐ అజయ్ బాబు, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్, మంచిర్యాల మహిళ పిఎస్ ఇన్స్పెక్టర్ వెంకట నర్సయ్య, ఎస్ఐ లు ఉన్నారు.

